సూర్య
నేటి దినపత్రిక
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబూబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
ఆదివారం | 28 | జనవరి | 2024 | పేజీలు : 10


## మేడారం మహా జాతర పోస్టర్లు ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



2 లో





# పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్

- దూకుడు పెంచిన ప్రధాన పార్టీలు
- గెలుపే లక్ష్యంగా పావులు
- ఇన్ చార్జీలను నియమించిన కాంగ్రెస్, బిజేపి
- టికెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు
- అభ్యర్థుల ఎంపికకూ సన్నాహాలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 27, మేజర్ న్యూస్ : ప్రధాన రాజకీయ పార్టీలలో లోక్ సభ ఎన్నికల హడావుడి మొదలైంది. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రధాన పార్టీలు దూకుడు పెంచాయి. తెలంగాణలో విలక్షణ తీర్పులకు పేరు పొందిన ఉమ్మడి వరంగల్ ప్రాంతానికి ప్రత్యేక పేరు ఉంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్, మహబూబాబాద్ మిగతా 2లో..




## పది ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 27, మేజర్ న్యూస్ : పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లా ను ప్రథమ స్థానంలో నిలిపే విధంగా కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శని వారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్సాల్లో మిగతా 2లో..



## రేషన్ కార్డు దారులకు అలర్ట్

### ఇంకా నాలుగు రోజులే గడువు

2లో..



## ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి27,మేజర్ న్యూస్ (సూర్య): ఇంటర్ పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావర ణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. శనివారం మిగతా 2లో..

# పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్

మొదటి పేజీ తరువాయి..

స్థానంలో నెలకొనబోయే పోటీ పై వివిధ వర్గాల్లో అసక్తి నెలకొంది. ఇక్కడ పోరుపై ద్విముఖమా... త్రిముఖమా అనే అంశంపై ఆయా వర్గాల్లో చర్చ జరుగుతోంది. త్వరలో ఎన్నికల షెడ్యూల్ వస్తుందన్న వార్తల నేపథ్యంలో కాంగ్రెస్, బిజేపి, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికలకు సిద్దమవుతున్నాయి. ఎంపి అభ్యర్థుల ఎంపికపై ప్రధాన పార్టీలు కసరత్తు ప్రారంభించాయి. శాసన సభ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను బేరీజు వేసుకుంటూ ముందుకెళ్లుతున్నాయి. రాష్ట్రం లో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపిలు గెలుపు వ్యహాలను రచిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో వరం గల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకునేందుకు ఇప్పటి నుంచే క్షేత్ర స్థాయిలో సర్వేలు నిర్వహించినట్లు ఆయా వర్గాలో చర్చ జరుగుతోంది. ఒక వైపు పార్టీ కేడర్ను సమాయత్తం చేస్తూనే మరోవైపు ప్రజల్లోకి వెళ్లేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హోరాహోరీగా పోరాడిన పార్టీలు ఇప్పుడు అదే స్థాయిలో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా తలపడనున్నాయి.ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలున్నాయి. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయంతో కాంగ్రెస్ జోరు మీద ఉండగా ఎంపి ఎన్నికల్లో విజయం సాధించే దిశగా బీఆర్ఎస్ వ్యూహాలకు పదును పెడుతోంది. మరో వైపు మోదీ చరిష్మాతో బీజేపి నాయ కత్వం ముందుకు సాగుతోంది. ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉవ్విళ్లూరుతున్న పలువురు నాయకులు టి కెట్ల కోసం ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

## పట్టు సాధించేందుకు...

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయాన్ని కొనసాగించేందుకు పావులు కదుపుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి రాష్ట్రంలో అధికా రంలోకి వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదే ఊపు కొనసాగిం చాలని భావిస్తోంది. ఇప్పటి నుంచి ఈ ఎన్నికలపై దృష్టి సారించింది. రెండు నియోజకవర్గాలకు మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను పార్లమెంట్ నియోజకవర్గాల ఇన్ చార్జీలుగా నియమించింది. పార్లమెంట్ ఎన్నికల్లో రెండు చోట్ల విజయం సాధించేందుకు ప్రణాళిక రూపొందిస్తుంది.

## మోదీ హవాపై బీజేపి ఆశలు...

మోదీ హవాపై బిజేపి నేతలు ఆశలు పెట్టుకున్నారు. అయితే కేంద్రంలో మూడో సారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా కమలం పార్టీ పార్లమెంట్ ఎన్నికల కోసం సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం వికసిత్ సంకల్ప పేరుతో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని బిజేపి శ్రేణులు , నేతలు కూడా ప్రజ ల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు. కార్యక్రమం కోసం ప్రత్యేకంగా జిల్లా , నియోజకవర్గం , మండల స్థాయిలో కేంద్ర పథకాలపై విస్తృత ప్రచారం పార్టీ నిర్వహిస్తుంది.

## భరోసా నింపుతూ...

అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారం కోల్పోయినప్పటికి ఉమ్మడి వరం గల్ జిల్లాలో బీఆర్ఎస్ తన పట్టు కోల్పోయింది. పార్లమెంట్ లో సిట్టింగ్ స్థానాలను ఎలాగైనా గెలువాలనే పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలో అధినా యకత్వం బీఆర్ఎస్ కేడర్ను పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలో అధికారం లోకి రాలేదని నిరుత్సాహానికి గురి కావద్దని చెబుతూనే క్యాడర్ లో భరోసా నింపుతోంది. గత ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలను బీఆర్ఎస్ గెలుచుకున్న విషయం విదితమే.



# పది ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి



మొదటి పేజీ తరువాయి..

హనుమకొండ జిల్లాలోని వివిధ మండలాల్లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పదో తరగతి పరీక్షల్లో విద్యార్థుల అభ్యసన స్థాయిలను మరింత మెరుగుపర్చడం అనే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల సంఖ్య , అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థుల మార్కుల ప్రగతి ఎలా ఉందనే వివరాలతో పాటు వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులను ఏ విధంగా సన్నద్ధం చేస్తున్నారనే వివరాలను కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనకబడి ఉన్నారో గుర్తించి వారిని ఏ విధంగా సిద్ధం చేస్తున్నారనే అంశాలపై చర్చించారు.అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించడానికి ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.పదో తరగతి విద్యార్థులకు రివిజన్ క్లాసులను నిర్వహించి వార్షిక పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి రోజు విద్యార్థుల అటెండెన్స్ను పర్యవేక్షించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. గతంలో కంటే ఈ సారి పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు దారులకు అలర్ట్

### ఇంకా నాలుగు రోజులే గడువు

మహా ముత్తారం జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: నకిలీ రేషన్ కార్డుల ఏరివేతకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ కేవైసీ గడువు జనవరి 31తో ముగియబోతుంది. రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులంతా సమీప రేషన్ షాపుల్లో ఎక్కడైనా కేవైసీ చేసుకోవచ్చని ప్రభుత్వం ఎప్పటి నుంచో చెబుతుంది. ఇంకా నాలుగు రోజులే సమయం ఉండటంతో కేవైసీ చేసుకోని వారు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.చాలా పాత కార్డుల్లో చనిపోయిన వారి పేర్లు, పెళ్లి చేసుకుని వేరే ప్రాంతాలకు వెళ్లిన ఆడపిల్లల పేర్లు అలానే ఉన్నాయి. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం 2023 సెప్టెంబర్ నుంచి ఈ కేవైసీ ప్రక్రియ చేపట్టింది. రేషన్ కార్డు ఉన్న ఫ్యామిలీ మెంబర్ల వేలిముద్రలు తీసుకుంటుంది. దూరంగా...వేరే ప్రాంతాల్లో ఉన్న వారు దగ్గర్లోని రేషన్ షాపుల్లో తీసుకునే వెసులుబాటు ఇచ్చింది. జిల్లాల్లో కేవైసీ అప్ డేట్ ప్రక్రియ వేగంగా జరిగినా.. హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాల్లో నత్తనడకన సాగుతోంది. ఇప్పటి వరకు ఇంకా 30 శాతం మంది కేవైసీ చేసుకోలేదని అధికారులు చెబుతున్నారు. కేవైసీ పూర్తి చేసుకోని వారికి రేషన్ కట్ అవుతుందనే ప్రచారం జరుగుతోంది.

# ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి..

ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి అధ్యక్షతన కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల పరీక్షలకు 19 థియరీ, 46 ప్రాక్టికల్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 9546మంది జనరల్ కాగా, 8541 ప్రాక్టికల్స్ కు హాజరవుతున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 1వ తేదీ నుండి ప్రాక్టికల్స్ 15 వరకు నిర్వహిస్తామని,ఇంటర్ థియరీ పరీక్షలు ఫిబ్రవరి 28వ తేదీ నుండి మార్చి 14వ తేదీవరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు బస్ లను పరీక్షల ముందు ఒక గంట ముందుగా విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించామన్నారు.విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా కు,పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులు శానిటేషన్ చేపట్టాలని, త్రాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్ లను, యాంటీ బయాటిక్ మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.పోలీస్ శాఖ బందోబస్తు చేపట్టాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ ఆకస్మికంగా పర్యవేక్షిస్తుందన్నారు. పోలీస్ శాఖ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా సిబ్బందితో ప్రశ్నపత్రాలు పరీక్షకు అరగంట ముందు కేంద్రాలకు అందించడం, జవాబుపత్రాలు ప్యాకింగ్ పటిష్టంగా చేపట్టి పోస్టల్ శాఖకు అందజేయాలన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్న పాత్రల ప్యాకింగ్ చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిఎస్పీ సత్యనారాయణ, తొర్రూరు ఆర్డిఓ నరసింహ రావు, ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, విద్యాశాఖ అధికారి రామారావు, విద్యుత్ శాఖ అధికారి నరేష్, డివిజనల్ పంచాయతీ అధికారి గంగ భవాని,ఆర్టీసీ డి.ఎం.శివప్రసాద్, వైద్యశాఖ అధికారి అంబరీష, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.



# మేడారం మహా జాతర పోస్టర్ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

### మేడారం జాతరకు రావలసిందిగా ఆహ్వానం పలికిన ఉమ్మడి జిల్లా మంత్రులు

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 27 (మేజర్ న్యూస్) : ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరిగే మేడారం మహా జాతర పోస్టర్ను సచివాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలతో పాటు జిల్లా ఇన్చార్జి మంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారుడు వేము నరేందర్ రెడ్డి, పలువురు అధికారులతో పాటు పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, సమ్మక్క సారలమ్మ తల్లుల పూజారులు ఈ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# ప్రత్యేక గ్రీవెన్స్‌లో స్వీకరించిన

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి



### అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశాల మేరకు శనివారం రోజున దివ్యాంగులకు, వయోవృద్ధులకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహించడం జరిగింది.ఈ గ్రీవెన్స్ లో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే , స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శారద, డిఎం హెచ్ ఓ వెంకటరమణ పాల్గొని దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ గ్రీవెన్స్ కి దివ్యాంగులు, వృద్ధులు జిల్లా నలుమూలల నుంచి వివిధ రకాల సమస్యల పై దరఖాస్తులు సమర్పించారు.మొత్తం దరఖాస్తు లు (17) రాగా అందులో3-డీఆర్డీఓ04-పౌర సఫరాల,04- సంక్షేమ శాఖ,01-EDM01-యువజన శాఖ01-MGM సూపరింటెండెంట్, 01 నల్లబెకలి తహసీల్దార్01-ఉపాధి శాఖ 01-కలెక్టరేట్ లకు సం బందించనవి ఉన్నాయి. వాటిని ఆయా శాఖలకు ఎండార్స్ చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ,సిబ్బంది, వృద్ధులు ,దివ్యాంగులు ఉన్నారు.

## చిత్ర లేఖనం లో మూడవ బహుమతి సాధించిన

## అనుప్రియను అభినందించిన ఐటీడీఏ.డి.డి. పోచం

ఏటూరు నాగారం జనవరి 27మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగరం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర ఈ ఏడాది ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరగనుంది. కాగా ఈ మహా జాతరలో పోలీసుల సేవలు హర్షనీయం. జిల్లా ఎస్పీ శబరిస్ జిల్లాలోని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు మహా జాతరలో పోలీసుల సేవలను గుర్తించేలా చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులుగా మూడవ బహుమతిగా ఏటూరు నాగారం బాలిక ఆశ్రమ పాఠశాల ఆకుల వారి ఘనపురం విద్యార్థిని అనుప్రీయ గెలుపొందాగా. శుక్రవారం రోజున కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదగా భాహుమతి ప్రధానం చేశారు.శనివారం రోజు అనుప్రీయా ను ఐటీడీఏ డి డి పోచం , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేవతి మరియు అధ్యాపక బృందం ఉషారాణి, ప్రభ,సరస్వతి, నిర్మల, చెంచయ, శ్రీలత, తులసి, అర్చన, చంద్రకళ, సుశీల, అరుణ, స్రవంతి, సమ్మయ్య రామ్మూర్తి, మధు, శంకర్ నారాయణ, సాంబయ్య ,కృష్ణమూర్తి మొదలైన వారు అనూప్రియ నీ అభినందించారు.




## షైనింగ్ స్టార్ ప్రైవేట్ పాఠశాల సీజ్ చేయాలి. ఎస్ ఎఫ్ ఐ. ఏటూరు నాగారం డివిజన్




ఏటూర్ నాగారం జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం మండల కేంద్రంలో షైనింగ్ స్టార్ పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఏటూరు నాగారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ... ఏటూరునాగారం మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ సురేందర్ కి వినతిపత్రం అందజేశారు.ఎస్ఎఫ్ఐ ఏటూరు నాగారం డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ మాట్లాడుతూ మండలం కేంద్రంలో షైనింగ్ స్టార్ పాఠశాల ఇరుకు, ఇరుకు ఉండటం వలన విద్యార్థుల గ్రౌండ్ లేక విద్యార్థులు కింద పడుతున్నారు తీవ్ర గాయాలు అయ్యే అవకాశాలు అని వారు అన్నారు అదేవిధంగా విద్యార్థులకు గ్రౌండ్ సరిపోక ఆటలు ఆడుకో లేక పోతున్నారు. పాఠశాల ముందు డ్రైనేజీ కాల్వ ఉండటం వలన విద్యార్థులకు దుర్వాసన కూడా వస్తుంది అన్నారు. పాఠశాలపై వెంటనే విచారణ జరిపి సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బైరెష్ ,స్వామి ,బాలు తదితరులు పాల్గొన్నారు

## గుర్తింపు కార్డులు అందించిన ఎస్ఐ రాజ్ కుమార్ సమావేశంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు



ఎల్కతుర్తి (మేజర్ న్యూస్ సూర్య) జనవరి 27: ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రతి శనివారం జరిగే అంగడిలో గొర్ల,మేకల అమ్మకం కొను గోలుదారుల సంక్షేమ సంఘాన్ని ముప్పై మంది సభ్యులతో ఏర్పాటు చేశారు .అధ్యక్షుడు మంతుర్తి కొమురయ్య యాదవ్ గుర్తిపు కార్డులను సభ్యులకు స్థానిక ఎస్ ఐ గోదారి రాజ్ కుమార్ చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎంపిటీసీల ఫోరమ్ అధ్యక్షుడు కడారి రాజు,కానిస్టేబుల్ రాజయ్య ,బక్కయ్య.సంఘ ఉపాధ్య క్షుడు జక్కుల రవి,కోశాధికారి ఎడ్ల మొగిలి,కార్యదర్శి అల్లి శ్రీను,ఎడ్ల సంపత్,రొడ్డబోయిన సంపత్,సురేష్,ఎడ్ల పోశాలు,ఎండి రజాక్ పాషా,మాదం రాజు,కసురబోయిన కుమార్,కృష్ణ ,రొడ్డబోయిన భిక్షప తి, మంతుర్తి రవి లు పాల్గొన్నారు.

## సత్య సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాసామాగ్రి, కథల పుస్తకాల పంపిణి



కేసముద్రం, జనవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ హైస్కూల్‌కు సత్యసాయి సేవా ట్రస్ట్ వరంగల్ ఆధ్వర్యంలో శనివారం రూ. 13 వేల విలువైన క్రీడాసామాగ్రి, రూ.3 వేల విలువైన కథల పుస్తకాలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో పుస్తక పఠనం తగ్గిందని, కానీ విద్యార్థులు ప్రతి రోజు కనీసం ఒక గంట తప్పనిసరిగా పుస్తకం చదవాలన్నారు.పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరగడం తో పాటు విలువలతో కూడిన విద్యాభ్యాసం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజు, గ్రామ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ , ట్రస్ట్ సభ్యులు బ్రహ్మదేవర లలిత, భూసాని మధులిక,పల్లెర్ల చైతన్య, కూరగాయల శ్రీలక్ష్మి, మంచికట్ల ప్రసూన, నేలపల్లి మాధవి, పాఠశాల ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య,బొల్లెద్దు చందర్, సత్యనారాయణ తో పాటు పలువురు ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## అగ్రంపాడు జాతరలో స్టీల్ రేలింగ్ పనులు ప్రారంభం



ఆత్మకూర్ జనవరి 27,(సూర్య న్యూస్): అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతరలో పలు అభివృద్ధి పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు స్టీల్ రైలింగ్ పనులు ప్రారంభమయ్యాయి. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ,మర్రి రెడ్డి తొలుత మన దేవతలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల దర్శనం కోసం ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తమకు ఇచ్చిన ఆదేశాల మేరకు స్టీల్ రైలింగ్ పనులను తమ సొంత ఖర్చులతో ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతర ఈవో శేషగిరి, డి ఈ, ఏఈ, శ్రీనివాస్, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మండల స్థాయిలో విద్యార్థులకు

# చెకుముకి పోటీలు




నెల్లికుదురు జనవరి 27 మేజర్ న్యూస్(సూర్య): విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే చెకుముకి పోటీల నిర్వహణ అనిజన విజ్ఞాన వేదికమండల కన్వీనర్ దేశెట్టి యాకన్న అన్నారు.శనివారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక,జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలోమండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు.అనంతరంఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నకళాశాల ప్రిన్సిపాల్ అరిగకుటిశ్రీనివాస్ రెడ్డి పాల్గొనివిద్యార్థులను ఉద్దేశించిమాట్లాడుతూనేటి పోటీ ప్రపం చంలో విద్యార్థులుసృజనాత్మకతో పాటు పట్టుదలతో కృషిచేస్తేనే ఉత్తమఫ లితాలుసాధించవచ్చునిఅన్నారు.విద్యార్థులలో ఉన్నసృ జనాత్మకత, కోటి తత్వాన్ని వెలికితీయడానికి చెకుముకి పోటీలు దోహదపడతా యని అన్నారు .ఇటువంటి పోటీలలో పాల్గొంటేనే విద్యార్థులలోని భయంతగ్గి పట్టుదల పెరుగుతుందని అన్నారు. చెకుముకి టాలెంట్ పరీక్షలోప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశామని అన్నారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు జిల్లా స్థాయి పోటీలకుఎంపికచేస్తారని తెలిపారు.ఈ చెకుముకిపరీక్ష లోమొదటి స్థానంగా ఇంగ్లీష్ మీడియంజడ్పీపి ఎస్ఎస్ మేచరాజు పల్లి, తెలుగు మీడియం విభాగంలోజడ్పీ పి ఎస్ ఎస్ఆలేరు పాఠశా లల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ద్వితీయ బహుమతి ని నెల్లికుదురు తెలంగాణరాష్ట్రఆదర్శ పాఠశాల గెలుపొందారు. కార్య క్రమంలోజన విజ్ఞాన వేదిక మండల బాధ్యులుకందికొండబాబు, వెంకటేశ్వర్లు, సతీష్, మహేందర్, నాగేశ్వరరావు, అధ్యాపకులు ప్రకాష్ బాబు, రఘురాం, శ్రీనివాస్, సుధాకర్, సుభాష్, స్పందన,ప్ర పదీప్,గౌరీ శంకర్, లక్ష్మణ్, మంగమ్మ, సైదా,వివిధ పాఠశాలల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తెలుగు

## హిందీ ఇంగ్లీష్ నిఘంటువుల పంపిణీ

### ప్రధానోపాధ్యాయులు హరినాథ్ బాబు



నెల్లికుదురు జనవరి 27 మేజర్ న్యూస్(సూర్య) వన సంరక్షణసేవా సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోవిద్యార్థులకు నిఘంటువులను పంపిణీ చేశారనిపాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ్ బాబు అన్నారు.శనివారం మండలంలోని నరసింహుల గూడెంపాఠశాల లోఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులకుబండారి ఉప్పలయ్య సుమారు14 వేల రూపాయలు విలువగలతెలుగు హిందీ ఆంగ్లని ఘంటువులనుపంపిణీ చేశారు.అనంతరం ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ స్థానికుడైన రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయుడు బండారి ఉప్పలయ్యమన సంరక్షణ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిఘంటువులను పంపిణీ చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ఉప్పలయ్యఎంపీటీసీ కృష్ణయ్య ,డాక్టర్ వెంకటేశ్వర్లు,జెల్లరమేష్,ఉప సర్పంచ్ నరేష్, వడగండ్ల ఉపేందర్, కార్యదర్శి మణివిష్ణు ఉపాధ్యాయులు ఎండి సైదులు పాషా,వై గోవర్ధన్,బి.విజయ్ కుమార్,కే సత్యనారాయణ,పి కీర్తన,కే మంజుల ,సురేష్ ,హిమబిందు, వెంకన్న, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై కొరడా ఝులిపించిన అధికారులు



### పలు ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు



వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ లోని పలుఆక్రమణలపై రెవిన్యూ, బల్దియా అధికారులు కొరడా ఝుళిపించి శనివారం నగర పరిధి లోని పలు ప్రాంతాల్లో ఆక్రమణ ల ను తొలగించారు. బల్దియా పరిధి 42 వ డివిజన్ వరంగల్ నాయుడు పెట్రోల్ పంప్ సమీపంలో గల ఖిలా వరంగల్ మండల రెవిన్యూ పరిధి 140 సర్వే నంబర్ పుల్లయ్య కుంటలో ప్రభుత్వ భూమిలో అక్రమంగానిర్మించిన ఏ సి షెడ్, గోడలను రెవెన్యూ, పోలీస్ అధికారులు కూల్చివేశారు.గ్రేటర్ వరంగల్ లోని 11వ డివిజన్ ములుగు రోడ్ కాపువాడ లో సిల్ట్ ఫోర్ ప్లస్ అనుమతులు పొంది నిబంధనలకు విరుద్ధం గా పెంట్ హౌజ్ , సిల్ట్ లో ఆక్రమణ లు చేసి నిర్మించిన కట్టడానలను బల్దియా టౌన్ ప్లానింగ్, డి ఆర్ ఎఫ్ సిబ్బంది సంయుక్తం గా కూల్చివేశారు.ఇట్టి కార్యక్రమం లో రెవిన్యూ , పోలీస్,టౌన్ ప్లానింగ్, డి ఆర్ ఎఫ్అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గత 20 సంవత్సరాలుగా రోడ్డు బ్లాక్ చేసిన పోలీసు అధికారులు



### పోలీసుల తీరు తో ఇబ్బంది పడుతున్న వాహనదారులు

### జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డు క్లియర్ చేయాలని

### డిమాండ్ చేసిన తుడుందేబ్బ

### జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి ప్రకాష్

ఏటూరు నాగారం జనవరి 27మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ప్రధాన జాతీయ రహదారి 163 గత 20 సంవత్సరాలుగా క్రితం నక్సల్స్ ప్రభావితం ఎక్కువగా ఉండటం వలన వలన పోలీసు ఉన్నత అదికారులు ఈ ప్రదన జాతీయ రహదారినీ మూసివేయడం జరిగినది అప్పటి నుండీ ప్రస్తుత నేటి రోజు వరకు అది అలాగే ఉంది జాతీయ రహదారి మూసివేసే సరికి ఐటీడీఏ పీవో గెస్ట్ హౌస్ చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి బారి వాహనాలు కంటైనర్ వెళ్ళాలంటే ఒక్కో సారి ఇరుక్కుపోయి గంటల తరబడి సమయం





పడుతుంది ఆ సమయంలో ఆర్టీసీ బస్సులు ఆటో లు స్కూల్ వ్యాన్ లు స్కూల్ పిల్లలు గంటల తరబడి స్కూల్ విద్యార్థులు వేచి ఉండి నానా ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వం స్పందించి వెంటనే జాతీయ రహదారి 163 పోలీస్ స్టేషన్ ముందు ఉన్న బారికెడ్లు చెక్ పోస్ట్ ద్వారములు తీసివేసి ఐటీడీఏ పీవో గెస్ట్ హౌస్ చుట్టూ కాకుండా డైరెక్ట్ గా వాహనాలు పంపించాలని తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి ప్రకాష్ డిమాండ్ చేశారు.

## మండల సర్వసభ్య సమావేశంలో

# సర్పంచుల గోడు వెళ్లబోత

**నాటి ప్రభుత్వం చెప్పిన అభివృద్ధి పనులన్నీ చేసి నష్టపోయాం**

**బిల్లులన్నీ పెండింగ్ లోనే ఉన్నాయి**

**అప్పుల్లో కూరుకుపోయాం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాం**

**సర్పంచుల మనోవేదన అర్థం చేసుకోవాలంటూ**

**ప్రభుత్వానికి వినతి**




ఆత్మకూరు జనవరి 27, (సూర్య న్యూస్): అప్పుల్లో కూరుకుపోయాం ఆపదలో ఉన్నాం ప్రభుత్వం ఆదుకోవాలి అంటూ ఆత్మకూర్ సర్వసభ్య సమావేశంలో పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆత్మకూరు మండలం సర్వసభ్య సమావేశం ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పన్నులు మరియు గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నివేదిక ఎంపీవో చేతన్ కుమార్ రెడ్డి చదువుతుండగా సర్పంచులు అధికారులు ప్రభుత్వం చెప్పినట్లు గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వాటి బిల్లులు ఇంతవరకు చెల్లించకపోవడం వల్ల ఆఫీసులో చుట్టూ తిరిగి వేసారి పోయామని ఆవేదన వ్యక్తం చేశారు తాము అధికారంలో ఉన్నప్పుడు కానీ బిల్లులు, ఇప్పుడు అధికారం కోల్పోయాక మా పరిస్థితి ఏంటి అని . కొత్తగట్టు సర్పంచ్ బోళ్ళ నరేష్ అధికారులను ప్రశ్నించారు. మండల పరిషత్ కార్యాలయంలోని సూపరిండెంట్ నిర్లక్ష్యంతో మరొకరి ఖాతాకు చెక్ పంపడం జరిగిందన్నారు దీనిపై అధికారులు క్లారిటీ ఇవ్వాలని ఆయన పట్టుబట్టారు. సూపరిండెంట్ నిర్లక్ష్యం మూలంగా తను రెండు నెలల నుండి డబ్బులు రాక ఇబ్బందులు పడ్డాన్నారు. మల్కపేట సర్పంచ్ మాడిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ గత మూడేళ్ల నుండి డబ్బులు రాకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు తమ బిల్లులు వచ్చేలా ఉన్నతాధికారులకు నివేదికలు పంపాలని సమావేశంలో కోరారు. అనంతరం అధికారులు తమ నివేదికలను చక చక చదువుకొని వెళ్లిపోయారు. సర్వసభ్య సమావేశానికి మత్స్యశాఖ, అబ్కారి ఎక్సైజ్ అటవీ శాఖల అధికారులు గైర్హాజర్ అయ్యారు. ఎంఈఓ రమాదేవి విద్యాశాఖ సంబంధించిన నివేదిక చదువుతుండగా ఉపాధ్యాయులు పాఠశాలలకు సరైన టైంలో హాజరు కావడం లేదని ఎంఈఓ పర్యవేక్షణ కరువైందని ఎంపీపీ మార్క సుమలత ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం ఎంపీపీ సుమలత జెడ్పిసి కక్కర్ల రాధికలు సమావేశంలో మాట్లాడుతూ సర్పంచుల పెండింగ్ బిల్లులు వచ్చేలా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని అధైర్య పడవద్దని సర్పంచులకు వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ట్రాన్స్ కో ఏ ఈ రవికుమార్, మండల వైద్యాధికారి స్పందన పశు వైద్యాధికారి ధర్మానాయక్, ఏపీవో రాజిరెడ్డి ఇరిగేషన్ ఏఈ జ్యోతి రాణి, ఆర్ఐ రవీందర్రావు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ కార్యదర్శిలు ఏఈఓ లు పాల్గొన్నారు.




## ఇంకా ఎన్ని సంవత్సరాలు ఈ కంపు వాసన భరించాలి

**పంచాయతీ పాలక వర్గం అసలు ఉన్నదా, లేదా**

**రోడ్డు ప్రమాదాలకు కూడా ఇది ఒక కారణం**

**సమస్య పరిష్కారం కాకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం**

**బిఎస్పి ఇంచార్జీ అట్టెం రమేష్**



మహాముత్తార జనవరి27 మేజర్ న్యూస్ సూర్య: మహాముతారౌ మండలంలోని యామనపల్లి లో గత సంవత్సరౌ నుండి ప్రధాన రహదారీ పై నుండి మురికి నీరు పోతు ,రోడ్డు మొత్తం భూరుధ మయం అవుతున్నది.గ్రామ సర్పంచి కి ఎన్ని సార్లు చెప్పిన కాని పట్టించుకోవడం లేదు అని గ్రామస్తులు బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ అట్టౌ రమేష్ ముదిరాజ్ దృష్టికి తీసుకవచ్చారు .తక్షణమే స్పందించిన రోడ్డు పై వెళ్తున్న మురికి నీటిని పరిశీలించి మాట్లాడుతూ... ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్ ,మహా రాష్ట్ర నుండి లక్షలాది మంది మేడారంకి ఈ రోడ్డు ద్వారా వెళ్తున్నారు అని. స్థానిక చిరు వ్యాపారులు మరియు కూరగాయలు , బేకరీ , కిరానౌ షాపుల వాళ్లకి చాలా ఇబ్బంది అవుతుంది అని రోడ్డు పైన చేత్త పేరుక పోవడం వలన స్థానిక ప్రజలు రోగాల భారీన పడుతున్నారు అని రోడ్డు ప్రమాదాలకు కూడా మురికి నీరు మరియు పేరుక పోయిన బురధ ముఖ్య కారణౌ అని తెలిపారు. స్థానిక సర్పంచి సిమోౌటు రోడ్డు పక్కన మురికి కాలువలు తీయకపోవడం వలన ప్రజలు నిత్యవసరాలకు వాడిన నీరు ఇలా రోడ్డు మీదకి వస్తుందని అని ఇప్పటికైనా కలెక్టర్ స్పందించాలని అట్టౌ రమేష్ ముదిరాజ్ కోరారు. శాస్వత పరిష్కారౌ చూపకూౌటే బిఎస్పి పార్టీ తరుపున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను హెచ్చరౌచారు .ఈ కార్యక్రమం లో నియోజకవర్గ అధ్యక్షులు రామి ల్ల రాకెష్ ,ప్రధాన కార్యదర్శి మలానా ,బిఎస్పి మండల నాయకులు ఉయ్యాల రాజ్ కుమార్ ,సోదరీ లింగమూర్తి ,స్థానిక చిరు వ్యాపారులు సమ్మయ్య,సందిపు కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంపీటీసీ



మహాదేవపూర్. జనవరి 27. మేజర్ న్యూస్ సూర్య : గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కాళేశ్వరం ఎంపిటిసి రేవెల్లి మమత నాగరాజు బహుమతులు అందజేశారు. మాజీ పాఠశాల వైస్ చైర్మన్ బందెల రాజేశ్వరి జ్ఞాపకార్థం వారి కుమారుడు బందెల బన్నీ ( వెంకటేష్ ) సుమారు 200 బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు ఉదయం సాయంత్రం స్నాక్ అందించి మంచి మనసు చాటుకొన్నారు.రెండు వందల బహుమతులు అందజేయ్యడం అభినందనీయమని అన్నారు. ఇంత చిన్న వయసులో సేవా భావం కలిగి ఉండడం సంతోషకరమని కొనియాడారు. భవిష్య త్తులో మరింత సేవ చేయాలని కోరుకున్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యం దిశగా ప్రయాణం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రీషియన్ డే

మరిపెడ,జనవరి 27,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో ఎలక్ట్రిషయన్ డే సందర్భంగా సంఘం అధ్యక్షులు బయ్యా రవి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎలక్ట్రిషన్ కార్మికులను ఆదుకోవాలని, కార్మికులందరికీ లేబర్ కార్డులు ఇప్పించాలన్నారు. అదే విధంగా నిరుపేద కార్మికులను గుర్తించి వారికీ ప్రజా పాలనలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. యూనియన్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని, కార్మికులకు ప్రమాద భీమా అందించాలన్నారు.అదేవిధంగా యూనియన్ లోని కార్మికులంతా కలిసి సమస్యల సాధనకు కృషి చేయాలన్నారు.తొలుత పట్టణంలో బైక్ ర్యాలీ తీసి అనంతరం జెండా ఎగురవేశారు. ఈ




కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్యామ్, నాగరాజు, వేణు, రాజేందర్, శ్రీను బోడ, సతీష్ బల్ల, రావిరాళ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




కేసముద్రం, జనవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): ఏ సముద్రం స్టేషన్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందుశనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు.కార్యక్రమంలో డిఇఓగా బానోత్ వసంత్, హెచ్ఎంగా ఎస్.కె తస్లీమా వ్యవహరించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజు, ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య, బొల్లెద్దు చందర్, సత్యనారాయణ తో పాటు పలువురు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి పోటీలు



కాటారం, జనవరి 27, మేజర్ సూర్యా న్యూస్: కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రభుత్వ విభాగంలో నిర్వహించిన పోటీలలో దామరకుంట సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ప్రథమ స్థానంలో నిలువగా, ద్వితీయ స్థానంలో చింతకాని జడ్.పి.హెచ్.ఎస్, తృతీయ స్థానంలో కాటారం గిరిజన సంక్షేమ పాఠశాల విజేతలుగా నిలిచాయి. ప్రైవేటు పాఠశాల విభాగంలో ఆదర్శ పాఠశాల ప్రథమ స్థానం, ద్వితీయ స్థాయిలో కేంబ్రిడ్జ్ పాఠశాల, తృతీయ స్థానంలో వివేకానంద పాఠశాల నిలిచాయి. ఉపాధ్యాయులు మాట్లాడుతూ మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమారాణి, సమ్మయ్య, రాజబాబు, శ్రీనివాస్, సుధాకర్, కుమారస్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పోన్నంపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

### చవటలకు మంత్రి పదవులు రావు నోరు అదుపులో పెట్టుకో

### మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబుపై

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చైతన్య ఫైర్



ఎల్కతుర్తి మేజర్ న్యూస్ సూర్య జనవరి 27: ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని సతీష్ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చైతన్య మాట్లాడుతూ. మంత్రి పొన్నం ఏ జిల్లా మంత్రి అని హేళనగా మాట్లాడడం మానుకోవాలని పదేళ్ల అధికారంలో ఉండి మంత్రి పదవి తెచ్చుకొని నువ్వు మంత్రి పదవుల గురించి ప్రజల సమస్యల గురించి నీకేం తెలుసు అని ఘాటుగా విమర్శించారు సిద్దిపేట, కా వరంగల్ కా, కరీంనగర్ కా అని మాజీ ఎమ్మెల్యే ప్రశ్నింటం సిగ్గుచేటని మంత్రి అంటే రాష్ట్రానికి మంత్రి అని రాష్ట్ర ప్రజలకు మంత్రి అని గుర్తు చేశారు. బీసీ వ్యక్తి మంత్రి కావడం ఇష్టం లేకనే మంత్రి పొన్నం పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, బీసీ బిడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శిస్తే ఊరుకునేదే లేదన్నారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఓటమిని తట్టుకోలేకనే మతిభ్రమించి మంత్రిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర ఝాన్సీపైన పోలీసుల దాడి సరికాదు



### రాజేంద్రనగర్ యూనివర్సిటీలో జరుగుతున్న

### అన్యాయంపై ప్రభుత్వం స్పందించాలి

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడుదుల మమన్ యాదవ్

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 27 (మేజర్ న్యూస్): రాజేంద్రనగర్ యూనివర్సిటీలో జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మమన్ యాదవ్ కోరారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ములుగు శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం ములుగులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మమన్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజేంద్రనగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీ లో జరుగుతున్నటువంటి అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ఏదైతే హైకోర్టుకు భూమిని కేటాయించిన తీరుపై ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. జీవో నెంబర్ 55ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు యూనివర్సిటీ భూములు పై జరుగుతున్నటువంటి అన్యాయం పై ఏబీవీపీ నాయకులు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు అక్రమంగా నాయకులను అరెస్ట్ చేశారని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి అయినటువంటి మహిళా కార్యకర్త అని చూడకుండా ఫ్రెండ్లీ పోలీస్ తీరును పూర్తిగా మాటల వరకే పరిమితం చేసి ప్రవర్తన మాత్రం అరాచకంగా జుట్టు పట్టుకుని రోడ్డుపై ఈడ్చుకెళ్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అలా చేసినటువంటి ఆ మహిళ కానిస్టేబుల్ ని వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. యూనివర్సిటీ భూమిపై జరుగుతున్నటువంటి అన్యాయంపై వెంటనే స్పందించి యూనివర్సిటీలకు న్యాయం చేయాలని అన్నారు. లేనియెడల ఏబీవీపీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేసిన ఎంపీడీవో



మహా ముత్తారం జనవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోజన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2024 లో భాగంగా 5 పాఠశాలల నుండి ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన విధ్యార్థులకు మహముత్తారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు మండల స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో దొబ్బలపాడు మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో కేజీబీవీ మహాముత్తారం విద్యార్థులు తెలుగు మీడియం లో ప్రథమ బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు బహుమలను ప్రధానం చేసిన అనంతరం మాట్లాడుతూ పిల్లలు శాస్త్రీయ వైఖరిని శాస్త్రీయ దృక్పథం ను అలవర్చుకొని సమాజంలో ఉన్నటువంటి మూఢ నమ్మకాలను మూఢ విశ్వాసాలను నిర్మూలించే విధంగా పాటుపడాలని సూచించారు ఈ కార్యక్రమంలో మహ ముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు యల్ ప్రకాష్ ,జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ హెచ్ దేవి సింగ్ మరియు వివిధ పాఠశాలల నుంచి వచ్చినటువంటి ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



# గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలి



## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 27, మేజర్ న్యూస్: కాళోజి కళా క్షేత్రం నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో హనుమకొండ బాల సముద్రం లో నిర్మిస్తున్న కాళోజీ కళా క్షేత్రం పనులపై కుడాఅధికారులు, నిర్మాణ పనులు చేపడుతున్న ఏజెన్సీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాలు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల కాళోజి కళా క్షేత్రం పనులను జిల్లా ఇంచార్జ్ మంత్రి , రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్ , సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కాళోజి కళా క్షేత్రంలో నిర్మిస్తున్న ఆడి టోరియం, హాల్ , ఇతర భవన నిర్మాణం , అందుకు సంబంధించిన ఏర్పాట్లు ఎంత వరకు వచ్చాయనే అంశాలతో పాటు గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేయడం పై సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నాయక్‌లు మాట్లాడారు. సమావేశంలో కుడాపిఓఅజిత్రెడ్డి, ఈఈ భీంరావు, నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### మధ్యాహ్న భోజనం కార్మికుల బిల్లులను సకాలంలో చెల్లించాలి
### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్

పరకాల, జనవరి 27, సూర్య న్యూస్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పరకాల పట్టణంలోని గర ల్స్ హై స్కూల్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసిన తరువాత కనీసం త్రాగు నీరు లేని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కనీసం వసతులు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మధ్యాహ్న బోజనం కార్మికుల బిల్లులను సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యా ప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ పాల్గొన్నారు.



# పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### మెడికల్ కళాశాల స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి
### అన్ని రకాలుగా ప్రజలకు అందుబాటులోకి రావాలి

నర్సంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ (సూర్య ): పట్టణ శివారులో నిర్మిస్తున్న 250 పడకల ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇంజనీర్ అధికారులను ఆదేశించారు.శనివారం రెవెన్యూ,ఇంజనీరింగ్, వైద్య అధికారులతో కలిసి నిర్మాణంలో ఉన్న 250 పడకల ఆసుపత్రిని సందర్శించి,వైద్య కళాశాల నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఈ విద్య సంవత్సరం లో విద్యార్థులకు ప్రత్యామ్నాయ సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని,మూడు నెలల్లో వైద్యశాల అందుబాటులోకి వచ్చే విధంగా పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వైద్య విద్య కళాశాలకు స్థలం కేటాయించడంతోపాటు రైతులకు దారి,ఆసుపత్రి దారు లను వేరువేరుగా ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. .ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ గోపాల్,డాక్టర్ మనోజ్ లాల్, ఇంజనీరింగ్ అధికారులు,ఎమ్మార్వో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, మండల నాయకులు,పట్టణ నాయకులు పాల్గొన్నారు.







# ప్రతి విద్యార్థి సామాజిక శాస్త్రవేత్తలు



మరిపెడ,జనవరి 27,మేజర్ న్యూస్(సూర్య): చెకుముకి మండల స్థాయి సైన్స్ సంబరాలలో పలువురు చెకుముకి మండల స్థాయి సైన్ సంబరాలు మరిపెడ మండల అధ్యక్షులు బయగాని రామ్మోహన్ అధ్యక్షతన స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు వక్తలు మరిపెడ మండల స్థాయి చెకుముకి పోటీ పరీక్షల సమయంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల తహసిల్దార్ సైదులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ అవగాహనను కలిగి ఉండి ప్రతి ప్రశ్నకు శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలి అన్నారు. మరిపెడ మండలం మున్సిపల్ కమిషనర్ ఏ. రాజు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడంలో చెకుమికి దోహదపడుతుందని ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవాలంటే చాలా అప్రమత్తతో ఉండాలన్నారు. మండల ఎస్ఐ షేక్ తాహేర్ బాబా మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయాన్ని ఎందుకు, ఏమిటి, ఎలా అని పరిశీలించి పరిశోధించాలన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త దారం నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మీకున్న సౌకర్యాలను అత్యంత సామర్థ్యం గా ఉపయోగిస్తున్నప్పుడే ముందుకు వెళ్తారని, ఇలాంటి చెకుముకి కార్యక్రమాలు మీ ప్రతిభకు సానబెట్టేదిగా ఉంటాయన్నారు. జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, శాంతి కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్స్, దేశం కోసం సైన్స్, పర్యావరణం కోసం సైన్స్ అను నినాదంతో జన విజ్ఞాన వేదిక పనిచేస్తుందని, సైన్స్ ప్రజలందరి దరికి చేరాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఏజె రామారావు మాట్లాడుతూ రాజ్యాంగంలోని 51 ఏహెచ్ ఆర్టికల్ ప్రకారము ప్రతి ఒక్కరూ శాస్త్రీ అవగాహనని, శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకులు సాహితీ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు ప్రణాళికలకు మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగలన్నారు. సీతారాంపురం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మందాటి రామచంద్రు మాట్లాడుతూ పరీక్షలు అంటే భయాన్ని వీడి,ఆహ్లాదంగా ఎలా రాయాలో చెకుముకి నేర్పిస్తుందన్నారు. గుండెపుడి ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ మాట్లాడుతూ పిల్లలకు పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టే విధంగా చెకుముకి నిర్వహిస్తున్న జెవివి బాధ్యులను అభినందించారు.రాంపూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శశిధర్ మాట్లాడుతూ ఇప్పటి విద్యార్థులు అత్యంత ప్రతిభాపాటవాలతో ముందుకు సాగుతున్నారని,వారి ప్రతిభకు అడ్డొచ్చే ప్రతి అంశాన్ని తీసివేయాలన్నారు.చెకుముకి సైన్స్ సంబరాల కన్వీనర్ షేక్ సుభాని మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో మండల వ్యాప్తంగా 1700 మంది విద్యార్థులు హాజరుకాగా,అందులో నుండి మండల స్థాయికి 72 మంది విద్యార్థులు ఎన్నికయ్యారు అన్నారు. మహబూబాబాద్ జిల్లా రాచకొండ రామచంద్రు, దీకుంట్ల వెంకన్న ,జనార్ధన్, మంగు, వెంకన్న, రాము, రాజకుమారి, విద్యార్థినీ విద్యార్థులు ,పాఠశాలల గైడ్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలలు ఇవే. ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విభాగం నుంచి టీఎస్ మోడల్ స్కూల్, మరిపెడ. ప్రభుత్వ తెలుగు మీడియం విభాగం నుంచి జడ్పిహెచ్ఎస్ వీరారం హై స్కూల్,ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం విభాగం నుంచి గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ ఎంపికయ్యాయి.కాగా జిల్లా స్థాయి పోటీకి ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికెట్లని, మెమొంటోలని ప్రముఖ వ్యాపారవేత్త దారం నాగేశ్వరరావు సహకారంతో అందజేశారు.టీములు ఫిబ్రవరి 3న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే జిల్లా స్థాయి చెకుముకి పరీక్షలకు హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.

## విశిష్ట సేవా పథకాన్ని అందుకున్న ఏఆర్ ఎస్ఐ రమేష్

### పథకాన్ని అందజేసిన జిల్లా ఎస్పీ శబరిష్



ములుగు, సూర్యప్రతినిధి జనవరి 27 (మేజర్ న్యూస్): ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న గుర్రపు రమేష్ విధుల్లో చూపిన అంకితభావానికి విశిష్ట సేవ పథకాన్ని దక్కించుకున్నారు. రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని ప్రభుత్వం అధికారుల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారుల పేర్లను ప్రకటించగా పోలీస్ ఏఆర్ విభాగం నుండి ఏఆర్ ఎస్ఐ గుర్రపు రమేష్ సేవా పథకం పొందారు. జిల్లా ఎస్పీ శబరీష్ సేవా పథకం పొందిన రమేష్ కు బ్యాడ్జిని అందజేసి ప్రశంసించారు. కాగా సేవా పథకంతో తన బాధ్యత మరింత పెరిగిందని ఈ సందర్భంగా రమేష్ సూర్య ప్రతినిధికి వివరించారు.

## జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపిక



దేవరుప్పుల జనవరి 27 (మేజర్ న్యూస్ సూర్య): జన విజ్ఞాన వేదిక నిర్వహించే జిల్లా స్థాయి చెకుముకి ప్రతిభ పరీక్ష పోటీలకు దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ శనివారం విలేకరులతో మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక నిర్వహించిన మండల స్థాయి చెకుముకి ప్రతిభ పరీక్ష పోటీలలో మా పాఠశాలకు చెందిన విద్యార్థులు పి. శశాంక్ 10వ తరగతి, కె. సిద్ధార్థ 9వ తరగతి, టి. శివ చరణ్ 8వ తరగతి కి చెందిన విద్యార్థులు మండల స్థాయిలో విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. రవీందర్, ప్రసాద్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ మండల నూతన కమిటీ ఎన్నిక



గార్ల జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): బహుజన సమాజ్ పార్టీ గార్ల మండల నూతన కమిటీని శనివారం ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న అధ్యక్షతన మండల అధ్యక్షులు గా మాలోత్ సుధాకర్ ఉపాధ్యక్షులు మొగిలి శ్రీను ప్రధాన కార్యదర్శి భానోత్ దీప్లా కార్యదర్శి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ నాయకులు బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు స్థానిక ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ సత్తా చాటుతామన్నారు. పేద ప్రజల కోసం అహర్నిశలు పట్టుదలతో కష్టపడి బహుజన సమాజ్ పార్టీని ముందుకు తీసుకెళ్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయితి పాలకవర్గానికి వీడుకోలు సమావేశం ఏర్పాటు

### గ్రామ పంచాయితీ కార్యదర్శి మరియు సిబ్బంది

వేలేరు. జనవరి 27 సూర్య న్యూస్ : గ్రామ పంచాయితీలో సర్పంచ్ కాయిత మాధవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన గామసభలో గ్రామంలోని 14 వార్డులలో రాబోయే 2024-2025 సంవత్సరానికి గాను చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులపైన సమీక్షాసమావేషం ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం గడిచిన 5సంవత్సరాల వ్యవదిని మొక్కవోని దీక్షతో పట్టుదలతో ఎన్ని అవరోధాలు ఏర్పడిన కరోనాను కూడా లెక్క చేయకుండా పతీ ఇంటికి సహాయసహకారాలు తోచిన విధంగా అందించి గామాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని కొనియాడుతూ గడిచిన 5సంవత్సకాలంలో ఎవరినైనా బాధపెట్టిన ఇబ్బంది పెట్టిన గ్రామప్రజలను సద్దాంహుస్సేన్ కోరారు. ఈ రోజు వీడుకోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం సర్పంచ్-ఉపసర్పంచ్-వార్డు మెంబర్లను శాలువాతో సన్మానించి మెమొంటోలను అందచేయడం జరిగింది కార్యక్రమంలో వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, ఉపసర్పంచ్ సద్దాంహు స్సేన్, వార్డు మెంబర్లు బైరి అనిల్, కన్నెబోయిన సవంతి,సూత్రపు రమేష్, గుండు స్వరూప,గుండు స్వప్న, ఇట్టబోయిన కరుణ,అత్తెన రాజేందర్,సూత్రపు కవిత, మునిగడప పద్మ, కార్యదర్శి రవికుమార్, సిబ్బంది సాంబయ్య, కళ్యాణ్, వీరన్న, భద్రయ్య, బాగ్యమ్మ, ప్రమీళ, భద్రయ్య, బాగ్యమ్మ, కిష్టయ్య, యాకుబ్, సతీష్, రజిత,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో బిసి హాస్టల్

### మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు

### హాస్టల్ వార్డెనపై చర్యలు తీసుకోవాలని వినతి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజకుమార్




మహాదేవపూర్. జనవరి27, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలోని బి సి బాలుర వసతి గృహంలోని మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు కుమార్ తెలిపారు,హాస్టల్ లో నెలకొన్న సమస్యల పై పలు మార్లు వార్డెన్ కు చెప్పిన పట్టించుకోలేదని అతని పై చర్యలు తీసుకోవాలి జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు,బి సి హాస్టల్ లోని సమస్య లను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు,వసతి గృహంలోని స్నానాలగదికి తలుపులు సక్రమంగా లేవని, మంచినీరు త్రాగటానికి సరియైన సదుపాయం లేక వసతి గృహంలో ఫ్యాన్లు లేక దోమల బారినపడి విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతలేడని ఆయన తెలిపారు.సమస్యలు పరిష్కరించాలని కోరిన వార్డెన్ నిమ్మకు నిరీత్తినట్లు వ్యవహరిస్తున్న హాస్టల్ వార్డెన్ పై జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయనకోరారు. లేనియెడల ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ధర్నాలు ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం చేయూత.!





## తొర్రూరు (జె) పాఠశాలకు దాతల వస్తువుల వితరణ

పాలకుర్తి, జనవరి27 (మేజర్ న్యూస్ సూర్య): 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని తొర్రూరు (జే) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల సౌకర్యార్థం కావాల్సిన వస్తువులను గ్రామ సర్పంచ్ , ఎంపీటీసీ, హైదరాబాద్ కు చెందిన దాతలు శుక్రవారం అందజేశారు. గ్రామ సర్పంచ్ నాయిని మల్లా రెడ్డి పాఠశాల కు ఫర్నీచర్ నిమిత్తం ఐదువేల రూపాయలు, గ్రామ ఎంపీటీసీ మడిపల్ల కౌసల్య- సోమయ్య దంపతులు ఫర్నీచర్ నిమిత్తము ఏడువేల ఐదువందల రూపాయలు, హైదరాబాద్ కు చెందిన పజ్జూరి నర్సింహులు -పంకజ దంపతులు పన్నెండు వేల రూపాయల విలువైన ఇరవై చిన్న ప్లాస్టిక్ కుర్చీలు ఆరు ఇనుప బెంచీలు బహుకరించారు. వారికి పాఠశాల , ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఉదయశ్రీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్, ఎస్మెమ్సీ ఛైర్మన్ లు రాములు, భాగ్య, ఉపాధ్యాయ బృందం కమలాకర్ రెడ్డి, ఉమ, కృష్ణవేణి, రమేష్, భగవాన్ రెడ్డి, సంధ్యారాణి,తులసి, సునీల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పరకాల పట్టణ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మహ్మద్ అలీ

పరకాల, జనవరి 27, సూర్య న్యూస్ : పరకాల పట్టణ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మహ్మద్ అలీని నియమించారు. శని వారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా నియామక కాపీని అందుకున్నారు. ఈ సందర్భంగా మహ్మద్ అలీ మాట్లాడుతూ పరకాల పట్టణ ప్రజలకు నావంతు సేవలు అంది స్తానన్నారు. శాదీఖానా, ఆశీర్ఖానా, గౌస్ పాక్ జెండా గద్దె సమ స్యలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి దృష్టికి తీసుక వెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కృషి చేస్తానన్నారు. సిఎం రేవంత్రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను పేద ప్రజలకు అందే విధంగా పని చేస్తానని చెప్పారు. తన నియమకానికి సహకరించిన మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు అజీజ్ మిర్జా, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల ఎంపిపి తక్కెళ్లపల్లి స్వర్ణలత, హనుమకొండ ఎస్సీ సెల్ చైర్మన్ పెరు మాండ్ల రామకృష్ణ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాల్య మిత్రుడిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత



దేవరుప్పుల జనవరి 27 (మేజర్ న్యూస్ సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని బోడబండ తండాకు చెందిన భూక్య మల్లేష్ తండ్రి భూక్య సంగుడు (75) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించిన విషయం తెలిసిన దేవరుప్పుల మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 బ్యాచ్ కి చెందిన భూక్య మల్లేష్ బాల్య స్నేహితులు అతడిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాల్యమిత్రులు నీలారపు శ్రీపాల్ యాదవ్ బూడిద ప్రశాంత్ భాషిపాక ఎల్లేష్ గోలి రవీందర్ రెడ్డి పల్సం నర్సిహులు డాక్టర్ బానోతు జాంబ జాటోతు శంకర్ అజ్మీర రవిలాల్ అజ్మీర వీరన్న భూక్య బన్సీ మిగతా మిత్రులు కూడా ఉన్నారు.



## ఘనంగా ఎలక్ట్రీషియన్ డే వేడుకలు

పరకాల, జనవరి 27, సూర్య న్యూస్ : పరకాల పట్టణంలో వెలుగు ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా థామస్ ఎడిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి యూనియన్ జెండాను యూనియన్ అధ్యక్షులు ఆకునూరి రమేష్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆకునూరి రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎండి ఉమర్,, రాంచందర్, రఘు, శివప్రసాద్,, సాంబయ్య, సదానందం, సాంబరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# అధైర్య పడవద్దు అండగా ఉంటాం

### పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జెంకి పూర్ణచారి మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం , నిత్యవసర సరుకులు పంపిణీ



పరకాల, జనవరి 27, సూర్య న్యూస్: అధైర్య పడవద్దు అండగా ఉంటానని పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జెంకి పూర్ణచారి అన్నారు. రేగొండ మండలం దమ్మన్నపేట కు చెందిన పద్మశాలి కుల బాంధవుడు నిరుపేద కుటుంబానికి చెందిన వలస కృష్ణ ఆనారోగ్యం తో మృతి చెందగా శనివారం కౌన్సిలర్ బెజ్జెంకి పూర్ణచారి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు అందచేశారు. కార్యక్రమంలో మృతుని భార్య వలస అనిత, కుమారుడు చరణ్, తల్లి చంద్రకళ, పుట్ట రవీందర్, దాసరి రవి, కొర్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర పనులను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు సూర్యప్రతినిధి/ తాడ్వాయి జనవరి 27 (మేజర్ న్యూస్): మేడారం జాతర పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ హరిత హోటల్, దేవాలయ పరిసరాలు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్, ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఊరట్టం రోడ్డు అభివృద్ధి పనులు, కన్నేపల్లి సారలమ్మ దేవాలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ శాఖల ద్వారా ప్రతిపాదిత పనులన్నీ ఈ నెలాఖరుకు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తాత్కాలిక పనులు, అప్పటికప్పుడు చేయాల్సినవి ప్రణాళికాబద్ధంగా పూర్తికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

అధికారులు క్షేత్ర స్థాయిలో వుండి, పనుల పర్యవేక్షణ చేస్తున్నట్లు, ప్రతిరోజు పనుల పురోగతిని సమీక్షిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. పనులు నిర్ణీత సమయంలో నాణ్యతతో పూర్తయ్యేలా జిల్లా స్థాయి అధికారులతో జోనల్ వైజ్





బృందాలు ఏర్పాటు చేసినట్లు, ఈ బృందాలు ప్రతిరోజు క్షేత్ర సందర్శన చేసి, పనుల నాణ్యత, త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకొంటాయని, పనుల పురోగతిపై ప్రతిరోజూ నివేదిక సమర్పిస్తాయని కలెక్టర్ అన్నారు. కన్నేపల్లి సారలమ్మ దేవాలయం వద్ద టాయిలెట్స్ మరమ్మతులు చేయించాలని, సెంటర్ లో ఉన్న వీధి దీపాల మరమత్తులు చేపట్టి వెంటనే అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని సదుపా యాలకల్పనకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ రాజేందర్, ఈఈ పిఆర్ అజయ్ కుమార్, డిపిఓ వెంకయ్య, తాడ్వాయి తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఆక్రమణలను తొలగించిన రెవెన్యూ, పోలీసు అధికారులు




వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా, ఖిలా వరంగల్ మండల ఉరుస్ రెవిన్యూ పరిధి 140 సర్వే నంబర్ లోని ప్రభుత్వ స్థలాన్ని అనధికారంగా ఆక్రమించుకోని అక్రమంగా నిర్మించినకట్టడాలను రెవిన్యూ, పోలీస్ అధికారులు సంయుక్తంగా తొలగించారు.జిల్లాలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఆక్రమణ నిర్మాణాలు చేస్తే చట్టం నిబంధనల మేరకు కఠినంగా వ్యవహరించడం జయుగుతుందని రెవిన్యూ అధికారులు హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమం లో రెవిన్యూ , పోలీస్,డి ఆర్ ఎఫ్అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

### ఆరు గ్యారెంటీలను ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తాం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, జనవరి 27, సూర్య న్యూస్: ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి అన్నారు. శనివారం పరకాల మండలంలోని పోచారం, పైడిపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకుకృషి చేయడం జరుగుతుందని తెలిపారు. టిపిఎస్సి చైర్మన్‌ను నియమించి ప్రక్షాళన చేయడం జరిగిందన్నారు. సంవత్సరం లోగా ఉద్యోగాల భర్తికి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చ బోతుందని ప్రాధా న్యత క్రమంలో ప్రతి గ్యారంటీ హామిని బాధ్యతలు తీసుకొని అమలు చేస్తా మన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పది లక్షల వరకు లబ్ది, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు. త్వరలోనే రేషన్ కార్డులు , కొత్త ఇండ్లు, పింఛన్లు , రుణ మాఫిలాంటి పథకాలను అమలు చేసి చూపిస్తుందని రేవూరి ప్రకాశ్రెడ్డి భరోసా ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలు కలిసి మెలిసి జీవించాలని అందరూ ఐకమ త్యంగా ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి



చెందుతుందని ఎమ్మెల్యే సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు గ్రామ పరిపాలనను నిర్వీర్యం చేసిందని వివర్శించారు . బీఆర్ఎస్ ప్రభుత్వం చిల్లి గవ్వ బిల్లులు చెల్లించక సర్పంచులకు గ్రామస్తులకు ముప్పు తిప్పలు పెట్టారని గుర్తు చేశారు. కొత్త ప్రభుత్వం ఇప్పుడు కొలువు తీరిందని అందరకి అన్ని సౌకర్యాలను సమకూర్చుతామని పేర్కొన్నారు. ప్రజలు ఈ ప్రజా ప్రభుత్వానికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి కోరారు.. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



